

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 148 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : ( 28 - 05 - 2023 ) | పేజీలు : 8


## పాము కాటుతో కానిస్టేబుల్ మృతి చెందడం విచారకరం

**న్యూస్ ( జనస్వరం ) :** రాజధాని అమరావతి ప్రాంతంలో పాము కాటుకు గురై కానిస్టేబుల్ శ్రీ పవన్ కుమార్ ప్రాణాలు కోల్పోవడం విచారకరమని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా నుంచి గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం అనంతవరం గ్రామానికి బందోబస్తు కోసం వచ్చి పాము కాటుతో పవన్ కుమార్ ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసి చాలా బాధనిపించింది. బందోబస్తు కోసం వచ్చినవారు ఆలయంలో నిద్రిస్తున్న సమయంలో ఈ సంఘటన జరగడం దురదృష్టకరం. డ్యూటీలో ఉన్నవారికి వసతులు లేమి ఉన్న విషయం ఈ సంఘటన తేటతెల్లం చేస్తోంది. బయట ప్రాంతాలకు విధుల నిమిత్తం వెళుతున్న పోలీస్ సిబ్బందికి భోజన, వసతి సదుపాయాలు ఎలా ఉంటున్నాయి? అనే విషయంపై ఒక ఎస్.పి. స్థాయి అధికారి ఆధ్వర్యంలో మదింపు జరగవలసి ఉంది. వారికి తగిన వసతులు ఏర్పాటు చేయవలసి ఉంది. ప్రాణాలు కోల్పోయిన పవన్ కుమార్



ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. పవన్ కుమార్ కుటుంబానికి తగినంత నష్టపరిహారం తక్షణం ఇవ్వాలని ప్రభుత్వాన్ని జనసేనాని కోరారు.

## జనసేన పార్టీ అధికార ప్రతినిధిగా దాసరి కిరణ్ కుమార్

**న్యూస్ ( జనస్వరం ) :** జనసేన పార్టీ అధికార ప్రతినిధిగా విజయవాడకు చెందిన దాసరి కిరణ్ కుమార్ ను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు నియమించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి కిరణ్ సేవలు అందిస్తున్నారు. అధికార ప్రతినిధిగా కిరణ్ సమర్ధవంతంగా రాణించాలని ఆశాభావం వ్యక్తంచేస్తూ పార్టీ అధ్యక్షులు అభినందనలు తెలిపారు. పార్టీ కోసం తొలినాళ్ళ నుండే కష్టపడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం సేవ చేస్తున్నారు. టి.వి డిబేట్లలో తనదైన శైలిలో ప్రత్యర్థులకు సమాధానం ఇస్తూ ప్రేక్షక పాఠకులకుల మనసులను దోచుకున్నారు. జనసేనపార్టీ ద్వారా తన గళాన్ని మరింత ఎక్కువ వినిపించేలా కృషి చేయాలని కోరుకున్నారు.



## గల్ఫ్ దేశాల్లోని ఎన్.ఆర్.ఐ. కార్యకర్తల అంకితభావం అమూల్యమైనది

**న్యూస్ ( జనస్వరం ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన పార్టీ అధికారంలోకి వస్తే భవిష్యత్తు తరాలకు భద్రత చేకూరుతుందనే పట్టుదలతో పనిచేస్తున్న గల్ఫ్ దేశాల ఎన్.ఆర్.ఐ. కార్యకర్తల అంకితభావం అమూల్యమైనదని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు స్పష్టం చేశారు.




దుబాయ్ పర్యటనలో భాగంగా శుక్రవారం అజ్మాన్ నగరంలోని మైత్రీ ఫాంలో జరిగిన గల్ఫ్ దేశాల ఎన్.అర్.ఐ. కార్యవర్గ సభ్యుల సమావేశంలో నాగబాబు గారు మాట్లాడుతూ.. వృత్తి, వ్యాపారం పరంగా గల్ఫ్ దేశాల్లో స్థిరపడినప్పటికీ మాతృభూమిపై మక్కువతో, ప్రజా ప్రయోజనాల కోసం జనసేన పార్టీని అధికారంలోకి తీసుకు రావాలనే తపనతో గల్ఫ్ దేశాల ఎన్.ఆర్.ఐ. కార్యకర్తలు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. ఎన్.అర్.ఐ. కార్యకర్తలకు పార్టీలో గౌరవప్రదమైన బాధ్యతలు అప్పగించాలని అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచన మేరకు గల్ఫ్ దేశాల్లో స్థిరపడిన ఎన్.ఆర్.ఐ. జన సైనికులు, వీర మహిళల కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఆస్ట్రేలియా ఎన్.అర్.ఐ. జనసైనికులు, వీర మహిళల సమన్వయకర్త శ్రీ కొలికొండ శశిధర్ ఎన్.అర్.ఐ. కార్యకర్తల విధి విధానాలను గురించి వివరించారు.

* **“దుబాయ్ - యూఏఈ” జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం**

అజ్మాన్ నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన “దుబాయ్ - యూఏఈ” జనసేన పార్టీ కార్యాలయంను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. సౌదీ అరేబియా, కువైట్, ఒమన్, ఖతార్, బహ్రెయిన్, యూఏఈ దేశాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యాలయంలో గల్ఫ్ జనసేన హెల్ప్ లైన్ కూడా ఏర్పాటు చేశారు. కేసరి త్రిమూర్తులు, చందక రామదాసు, కంచన శ్రీకాంత్ నేతృత్వంలోని స్థానిక కమిటీ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఒమాన్, ఖతార్, బహ్రెయిన్ దేశాలలో స్థిరపడిన జన సైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాల పంపిణి పేరుతో జగన్ రెడ్డి చేసింది పెద్ద మోసమే : గాదె వెంకటేశ్వరరావు

**గుంటూరు ( జనస్వరం ) :** జిల్లా కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వవహించడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ప్రసంగించారు. గాదె మాట్లాడుతూ.. జగన్ రెడ్డి గారి లాంటి వాళ్ళని చూసే సామెతలు కనిపెట్టారు. ఆయన ఒక దొంగ అని దేశం మొత్తం తెలుసు. 16 నెలలు జైలులో ఎందుకు ఉన్నారో అందరికి తెలుసు. కొన్ని వేల కోట్లు స్కామ్ చేసిన కేసులో ముఖ్య ముద్దాయిగా ఉన్న జగన్ రెడ్డి గారు ఒక్క కేసు కూడా లేని జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారిని దొంగల ముఠా అంటూ సంబోధించడం హాస్యాస్పదం. ఇప్పుడు ఆయన పెద్ద మోసగాడు.. మోసగాడు అని ఎందుకు సంబోధిస్తున్నానో అందిరికీ తెలుసు. ముఖ్యమంత్రి అయిన తరువాత మాటలలో తప్పించి ఒక ఐటీ పరిశ్రమ తీసుకువచ్చింది లేదు, ఒక నిర్మాణం చేసినిది లేదు, ఒక రోడ్డు వేసింది లేదు. కేవలం డబ్బు పంచడం తప్పించి ఆయన ఈ రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏమి లేదు. నిన్న కూడా ఇళ్ల పట్టాల పంపిణి పేరుతో చేసింది పెద్ద మోసమే.. కనీస అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు ఆ పట్టాల వల్ల ఎవరికీ ఎటువంటి ఉపయోగం లేదని.. ఈ ప్రభుత్వ హయాంలో ఉన్న ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సలహాదారులందరూ చేతగాని పరిస్థితుల్లో ఉండడం వల్ల నిన్న అంత పెద్ద మోసం జరిగింది.




అసలు సీ.ఆర్.డి.ఏ నుండి ప్రభుత్వం భూముల్ని పంచే అర్హత లేదు. ఎమ్మార్వోలు వాటికి సంతకాలు పెట్టే అధికారం అస్సలు లేదు. కానీ చట్ట బద్ధత లేకుండా కొంత మంది అమాయకులకు ఆశ చూపించి వారిని తీసుకొచ్చి పట్టాల పంపిణి కార్యక్రమం చేశారు. నిన్నటి రోజున ప్రజలందరూ చూసారు, వివేకానంద రెడ్డి గారి హత్యా కేసులో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి అంతా ముందే తెలిసి జరిగింది అని సీబీఐ వారు కుండ బద్దలు కొట్టేశారు. సీబీఐ ఒక ముద్దయిని అరెస్ట్ చెయ్యాలని రాష్ట్ర పొలిసు శాఖని కోరితే పొలిసు వారి నుండి మద్దతు దొరకకపోవడం ఎంత సిగ్గు చేటో రాష్ట్ర ప్రజలందరి గమనించాలని జనసేన పార్టీ తరపున కోరుతున్నామన్నారు.

## జనసేన నిర్మాణంలో వీర మహిళల పాత్ర కీలకం

జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతం కోసం వీర మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, జనసేనలో మహిళలకు ఎప్పటికీ గౌరవ ప్రదమైన హోదా ఉంటుందని, ప్రత్యేకంగా ఎన్.అర్.ఐ. వీర మహిళలకు పార్టీలో సముచితమైన స్థానం కల్పిస్తామని




జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు గారు స్పష్టం చేశారు. దుబాయ్ దేశం అజ్మాన్ నగరంలోని “దుబాయ్ - యూఏఈ” జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం వీర మహిళలతో నాగబాబు గారు ముఖాముఖి మాట్లాడారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు పార్టీ పరంగా ఏ కార్యక్రమం చేపట్టినా వీర మహిళలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, ప్రణాళికలు, సామాజిక అంశాలకు సంబంధించి వీర మహిళలు వ్యక్త పరచిన ప్రశ్నలు, సందేహాలకు నాగబాబు గారు కూలంకుషంగా వివరణ ఇచ్చారు. ఆస్ట్రేలియా ఎన్.అర్.ఐ. జనసైనికులు, వీర మహిళల సమన్వయకర్త కొలికొండ శశిధర్ జనసేన బలోపేతం కోసం ఎన్.అర్.ఐ. వీర మహిళల పాత్ర అనే అంశంపై మాట్లాడారు. సౌదీ అరేబియా, కువైట్, ఒమన్, ఖతార్, బహ్రెయిన్, యూఏఈ దేశాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో, కేసరి త్రిమూర్తులు, చందక రామదాసు, కంచన శ్రీకాంత్ నేతృత్వంలోని స్థానిక కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

# కరెంట్ కోతలతో వాత!

## ఎడిటోరియల్



*** విద్యుత్ అంతరాయాలతో అల్లాడుతున్న జనం**
*** అనధికారికంగా కరెంటు కోతలు**
*** వేసవిలో ప్రజల నరకయాతన**
*** ఆక్వా రంగానికి తీవ్ర నష్టం**
*** ఆసుపత్రుల్లో రోగుల అపసోపాలు**
***నిమ్మకునీరెత్తిన అధికారగణం**
*** నిస్సిగ్గుగా విద్యుత్ మంత్రి గొప్పలు**

''ఆంధ్రాలో విద్యుత్ డిమాండ్ ఎన్నడూ లేనంత పెరిగింది. పెరిగిన డిమాండును సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. పవర్ డిమాండు పెరగడం రాష్ట్రంలో ఆర్థిక ప్రగతికి నిదర్శనం''

-ఇవి విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈమధ్య చేసిన వ్యాఖ్యలు.

మంత్రి మాటల్ని బట్టి చూస్తే రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోతలు లేవనే అనుకుంటారు ఎవరైనా.

కానీ ఒక్కసారి రాష్ట్రంలోని ఏ గ్రామానికైనా, ఏ పట్టణానికైనా వెళ్లి అక్కడి ఎవరినైనా అడిగితే... అందుకు భిన్నమైన వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

''కరెంటు ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో చెప్పలేకపోతున్నాం. రాత్రుళ్లు ఇష్టం వచ్చినట్టు ఆపేస్తున్నారు. ఉక్కపోతతో చచ్చిపోతున్నాం'' అంటూ వాపోతారందరూ.

మరి ఇది దేనికి సంకేతం?

ప్రజల వాస్తవిక బాధలు పట్టని ప్రభుత్వ నిర్వాకానికి నిదర్శనం!

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి సాక్ష్యం!

నేతల నిస్సిగ్గు వ్యవహార శైలికి దర్పణం!

ఆంధ్రప్రదేశ్‌లో పల్లెలని లేదు, పట్టణమని లేదు. ఎక్కడ చూసినా విద్యుత్ అంతరాయాలతో ప్రజలు సతమతమవడమే కనిపిస్తుంది. ఓ వైపు మండు వేసవి, అంతకంతకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, మరోవైపు గాలిలో తేమ ఎక్కువగా ఉండే ఆంధ్రా వాతావరణం వల్ల నిలువునా చెమటలు కారిపోయే ఉక్కపోత సమస్య. వీటితో పాటు కరెంటు కోతలు వేధిస్తున్నాయి.

రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామంటూ మంత్రివర్యులు చెబుతుంటే ఇలా ఎందుకు జరుగుతోందంటే... దానికి కారణం వాస్తవాలను మరుగున పరిచి ప్రజలను మభ్యపెట్టే ప్రభుత్వ ధోరణే కారణమని చెప్పుకోవాలి.

నిజానికి రాష్ట్రంలోని సబ్‌స్టేషన్ల పరిధిలో ఎక్కడ విద్యుత్‌కు అంతరాయం జరిగినా అలా ఎందుకు జరిగింది, తిరిగి ఎంతసేపటికి పునరుద్ధరణ అయింది, సమస్య ఏంటి, దాన్ని ఎలా పరిష్కరించారు అనే వివరాలను ఆయా అధికారులు నమోదు చేయాలి. అలా నమోదు చేసినప్పుడు రాష్ట్రంలో ఎంత విద్యుత్ డిమాండు ఉంది, ఎంత మేరకు సరఫరా ఉంది, లోటు ఎంత లాంటి వాస్తవాలు బయటకు వస్తాయి.

అయితే రాష్ట్రంలో అలా జరుగుతున్న దాఖలాలు లేవు. సబ్‌స్టేషన్ పరిధిలో వాస్తవమైన విద్యుత్ డిమాండును తగ్గించి చూపడానికి అధికారులు అనధికారికంగా కోతలు విధిస్తున్నారు. ఆ వివరాలు మాత్రం రికార్డుల్లోకి ఎక్కకుండా చూస్తున్నారు. కేవలం ఎక్కడైనా సాంకేతిక సమస్య వల్ల కరెంటు సరఫరా ఆగిపోయినప్పుడే ఆ వివరాలను రాస్తున్నారు.

* అన్నీ కాకిలెక్కలే...

రాష్ట్రంలో దాదాపు 320 సబ్‌స్టేషన్లు ఉన్నాయి. వీటిలో 400 కేవీ (కిలో వోల్టులు), 220 కేవీ, 132 కేవీ విభాగాలు ఉన్నవి ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో సరఫరా అవుతున్న విద్యుత్ సరఫరా, డిమాండ్ లాంటి వివరాలను అధికారులు సరిగా నమోదు చేయడం లేదంటే ప్రజలకు చెబుతున్నవి కాకిలెక్కలేననడంలో సందేహం ఏమాత్రం లేదు. రాష్ట్రంలో థర్మల్, జల, గ్యాస్, సౌర ఇలా వేర్వేరు పద్ధతుల్లో విద్యుదుత్పత్తి జరుగుతోంది. అయితే అనేక కారణాల వల్ల ఇవి తమ పూర్తి సామర్థ్యం మేరకు విద్యుదుత్పత్తిని చేయలేకపోతున్నాయి. ఆయా విద్యుదుత్పత్తి సంస్థల్లో ఉన్న సమస్యలేంటో తెలుసుకుని వాటిని సరిదిద్ది వేసవిలాంటి అత్యధిక డిమాండు ఉన్న రోజులకు అనుగుణంగా కరెంటు అందేలా చూడాలనే కనీస బాధ్యతను అటు అధికారులు కానీ, ఇటు అధికార నేతలు కానీ పట్టించుకోపోవడమే రాష్ట్రంలో అనధికారికమైన కోతలకు అసలు కారణం.

విద్యుత్ శాఖ మంత్రి వేసవికి ముందు ఫిబ్రవరి నెలలో విద్యుత్ అధికారుల సమావేశం తర్వాత చెప్పిన వివరాల ప్రకారం... రాష్ట్రంలో వేసవి కాలంలో రోజుకు 240 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరమవుతుందని, కానీ ప్రస్తుతం 210 మిలియన్ యూనిట్ల మాత్రమే ఉత్పత్తి ఉందని కాబట్టి విద్యుత్ సరఫరా సక్రమంగా చూసుకోవలని అధికారులను ఆదేశించామని గొప్పగా ప్రకటించారు. అయితే విలేకరుల సమావేశాల్లో వివరాలు ప్రకటించడంలో ఉన్న శ్రద్ధ, ఆ తరువాత పరిస్థితిని సమీక్షించడంలో కొరవడిందనడానికి ప్రస్తుతం ఎడాపెడా విధిస్తున్న అనధికార కోతలే ప్రత్యక్ష నిదర్శనం.

ఈ నేపథ్యంలో మే 18న రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేనంత అత్యధికంగా రికార్డు స్థాయిలో 251 మిలియన్ యూనిట్ల డిమాండు ఏర్పడింది. ఇలా ఏర్పడిన అత్యధిక డిమాండును సమర్థవంతంగా ఎదుర్కోగలిగామంటూ మంత్రివర్యులు తాజాగా మరోసారి విలేకరుల సమావేశంలో గొప్పలు వినిపించారు. ఈ సందర్భంలోనే ఆయన, ''అత్యధిక విద్యుత్ డిమాండు ఆర్థిక ప్రగతికి సూచన'' అని కూడా వక్కాణించారు.

మరయితే రాష్ట్రంలో ఏ పల్లెలో చూసినా, ఏ పట్టణంలో చూసినా ఎప్పుడు కరెంటు ఉంటుందో, ఎప్పుడు ఉండదో తెలియని స్థితిలో ప్రజలెందుకు ఉన్నారు? అనేది కీలకమైన ప్రశ్న. ఈ నేపథ్యంలో వాస్తవాలను పరిశీలిస్తే విద్యుత్ డిమాండ్ ఏటా పెరుగుతూ ఉంటుంది. అయితే దానికి తగినట్టు విద్యుత్ ఉత్పత్తి, సరఫరాలు జరగకపోవడమే ఎడాపెడా కోతలకు కారణమని చెప్పకతప్పదు.

* అడుగడుగునా అవస్థలే...

నేతలు, అధికారుల కాకి లెక్కల సంగతి పక్కనపెడితే, అనధికార విద్యుత్ అంతరాయాల వల్ల రాష్ట్రంలో దెబ్బతినని రంగమంటూ లేదనడంలో సందేహం లేదు. వ్యవసాయ రంగం, ఆక్వా రంగం, వైద్య రంగం, విద్యారంగం... ఇలా దేన్ని తీసుకున్నా జనం అల్లాడిపోతున్న వాస్తవాలే కనిపిస్తాయి.

ఉదాహరణకు రాష్ట్రంలో మొత్తం 4 లక్షల ఎకరాల్లో రొయ్యల పెంపకం జరుగుతోంది. వీటిలో సగానికి సగం గణపవరం, నిడమర్రు, ఉండి, భీమవరం, పాత కోడేరు, ఆకివీడు తదితర మండలాల్లోనే ఉంది. ఈ ప్రాంతాల్లో రొయ్యల సాగు చేసే ఎవరిని కదిలించినా కన్నీరు మున్నీరవుతూ తమ బాధలు వ్యక్తం చేస్తున్నారు. రొయ్యల సాగు లాభాల బాటలో సాగాలంటే కరెంటు సరఫరా నిరంతరాయంగా ఉండాలి. ఎందుకంటే రొయ్యలు పెరిగే చోట ఏరియేటర్లను ఏర్పాటు చేస్తారు. ఇవి తిరుగుతూ ఉంటేనే రొయ్యలకు ఆక్సిజన్ సరఫరా సక్రమంగా సాగి అవి ఆరోగ్యవంతంగా ఎదుగుతాయి. కరెంటు పోయి ఒక్క పది నిమిషాలు ఏరియేటర్లు ఆగిపోయినా నష్టం వాటిల్లుతుంది. అయితే ప్రస్తుతం రాత్రి వేళల్లో ఉన్నట్టుండి చెప్పాపెట్టకుండా కరెంటు కోతలు విధిస్తుండడంతో రొయ్యల రైతులకు కంటి మీద కునుకు ఉండడం లేదు. దీంతో జనరేటర్లను వాడాల్సి రావడంతో ఖర్చు తడిసిమోపెడవుతోంది. జనరేటర్ నడవాలంటే గంటకు ఆరు లీటర్ల డీజిల్ అవసరమవుతుంది. ఇందుకు దాదాపు రూ. 600 ఖర్చు అవుతుంది. ఇలా రోజుకు మూడు గంటల పాటు జనరేటర్ వేసుకుంటే దాదాపు రూ. 1800 వ్యయం తప్పదు. ఇక జనరేటర్ అద్దె నిమిత్తం నెలకు రూ. 10 వేల నుంచి రూ. 12 వేల వరకు భరించాల్సి వస్తోంది. దీనికి తోడు రొయ్యల ధర సరిగ్గా పలకక రొయ్యల రైతులు సతమతమవుతున్నారు. రొయ్యల మేత, విద్యుత్ ఛార్జీలు, ఇతర ఖర్చులు పెరగడంతో ఎకరాకు మూడు నాలుగు లక్షల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో అనధికార విద్యుత్ కోతల వల్ల ఆక్వా రైతులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

* ఆసుపత్రుల్లో అల్లాడుతున్న రోగులు

అసలే అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులు విద్యుత్ కోతల వల్ల నానా పాట్లు ఎదుర్కొంటున్న దయనీయ స్థితి రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చూసినా కనిపిస్తోంది. ఎందుకంటే చాలా ఆసుపత్రులలో జనరేటర్లు లేవు. ఒకవేళ ఉన్నా డీజిల్ కొనుగోలుకు ప్రత్యేక నిధులు కేటాయించక వాటిని వాడలేని పరిస్థితి. దీనికి తోడు నిర్వహణ లోపాలు. ఈ కారణాల వల్ల రాత్రుళ్లు కరెంటుకు అంతరాయం కలిగినప్పుడు అటు రోగులు, ఇటు వైద్యులు కూడా అవస్థలు పడుతున్నారు. కొవ్వొత్తులు, సెల్‌ఫోను లైట్ల వెలుగులో చికిత్సలు చేయక తప్పని దారుణ పరిస్థితి అనేక ఆసుపత్రుల్లో కనిపిస్తోంది. చాలా ఆసుపత్రులు కరెంటు పోతే అంధకారంలో కూరుకుపోతున్నాయి. అలాగే విద్యుత్ కోతల సమయంలో ఎక్స్‌రేలు తదితర వైద్య పరీక్షలకు కూడా అంతరాయం ఏర్పడుతోంది. చాలా ఆసుపత్రుల్లో ఏసీలు, ఫ్యాన్లు సరిగా పనిచేయని దుస్థితి ఉంది. ఇక కరెంటు కోత సమయంలో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు.

కర్నూలు జిల్లా ఆదోనిలో కరెంటు కోతల వల్ల తాజాగా రోగులు విలవిలలాడిపోయారు. వంద పడకల ఆసుపత్రి అయిన ఇక్కడికి రోజుకు 400 మంది రోగులు వస్తుంటారు. వీరందరికీ వైద్య పరీక్షలు, చికిత్సల్లో తీవ్ర నిరీక్షణ తప్పలేదు. విజయవాడ దంత వైద్య కళాశాలలో విద్యుత్ కోత వల్ల కరెంటు వచ్చేవరకు వేచి చూడాల్సి వస్తోంది. తిరుపతి జిల్లా వెంకటగిరి వైద్య కేంద్రంలో జనరేటర్‌ను తెచ్చి ఏడాది అవుతున్నా కనెక్షన్ ఇవ్వని వింత పరిస్థితి నెలకొని ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే విజయవాడ, చిత్తూరు, తిరుపతి, సూళ్లూరు పేట, శ్రీకాకుళం, పాతపట్నం, ప్రకాశం, ఏలూరు... ఇక్కడా అక్కడా అని కాదు ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో చూసినా కరెంటు కోతలతో ఉన్న అరకొర సౌకర్యాలు సైతం దూరమై అల్లాడిపోతున్న రోగులే కనిపిస్తున్నారు.

అనధికార విద్యుత్ కోతల వల్ల ఇళ్లల్లో, వీధుల్లో, కార్యాలయాల్లో, ఆసుపత్రుల్లో ఇలా ఎక్కడ చూసినా జనం అగచాట్లు పడుతున్నారు. ప్రభుత్వాధినేతలు మాత్రం మాయ మాటలతో 'కోత'ల రాయుళ్లలాగా కాలక్షేపం చేస్తున్నారు.



# పేద సామాన్య ప్రజల మధ్య సీఎం జగన్ చిచ్చు పెడుతున్నారు

**విజయవాడ ( జనస్వరం )** : జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ తన కార్యాలయం నుంచి విడుదల చేసిన వీడియోలో మాట్లాడుతూ విజయవాడ నగరంలోని పేద సామాన్య ప్రజల మధ్య సీఎం జగన్ చిచ్చు పెడుతున్నారని, ముందుగా సెంటు భూమి ఇళ్ళ పట్టాలు తీసుకోవడమే విజయవాడ నగరంలోని పేద సామాన్య ప్రజలు చేసిన పాపమా? అని విజయవాడ నగరంలోని ఇల్లు లేని పేదలందరినీ ఒకేలా చూడాలన్నారు. ఒకే విలువైనటువంటి సెంటు భూమిని పంపకం చేయాలని, విజయవాడ నగరంలోని పేద ప్రజలందరికీ విజయవాడ నగరంలోని ఇళ్ళ పట్టాలివ్వాలని, నా బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు ముస్లింలకు అగ్రవర్ణ పేదలకు విజయవాడ నగరంలోనే ఇళ్ళ పట్టాలివ్వాలని, విజయవాడ నగరం నడి బొడ్డున ఉన్న PWD గ్రౌండ్స్, సీబార్ డిస్నీల్ ల్యాండ్, సితార సెంటర్ మరియు నిరుపయోగంగా ఉన్నటువంటి ఇతర ప్రభుత్వ స్థలాల్లో విజయవాడ నగరంలోని పేద సామాన్య వర్గాలకు ఇక్కడే ఇళ్ల పట్టాలి ఇవ్వాలని అన్నారు. విజవాడ నగరంలోని పేదలు ఏం పాపం చేశారని, ముందుగా ఇళ్ళ పట్టాలు తీసుకోవడమే నేరమా? అని ముందుగా తీసుకున్న పేదలకు సామాన్యులకు వెదురుపావులూరు, కొండపావులూరు, వెలగలేరు, ముస్తాబాద్, సూరంపల్లి, కంకిపాడు, వణుకూరులో ఇచ్చారు కానీ ఇప్పుడున్న వారికి మాత్రం అమరావతిలో ఇచ్చారని అన్నారు. ఆస్తి విలువలో భారీ వ్యత్యాసం ఉంటుంది కదా పేదల మధ్య చిచ్చు పెడతునరని, సీఎం జగన్ గారు అందరికీ ఒకే విలువైనటువంటి సెంటు భూమి ఇవ్వచ్చు కదా అని అన్నారు. ఇళ్ల పట్టాలిచ్చిన వారిలో మెజారిటీ లబ్ధిదారులు వైసీపీ నాయకుల కార్యకర్తలేని, విజయవాడ నగరంలోని పేదలందరికీ ఒకేలా చూడాలి ఒకే విలువైనటువంటి సెంటు భూమిని పంపకం చేయాలని సామాజిక న్యాయం అంటున్నారు కానీ



ఇదేం సామాజిక న్యాయం సీఎం జగన్ గారు సమాధానం చెప్పాలన్నారు. ముంపు ప్రాంతానికి గురయ్యే ప్రాంతంలో సెంటు భూమిచ్చి అక్కడ నిర్మాణం చేసుకున్న వారికి ఒక విలువ అమరావతిలో సెంటు భూము తీసుకున్నారు కి మరొక విలువ ఉంటుందని ఇది సామాజిక న్యాయం అవుతుందా సామాజిక ద్రోహం అవుతుందో మీరు సమాధానం చెప్పాలని, గతంలో రాజధాని అమరావతి ప్రాంతంపై అనేక ఆరోపణలు చేశారన్నారు. అమరావతి దండగ అన్నారు నేడు అమరావతిలో పట్టాల పండుగ అంటున్నారని, ఇదేం దుర్మార్గం? అమరావతి ప్రాంతం నిర్మాణానికి పనికిరాదన్నారని నిర్మాణ వ్యయం ఎక్కువ అవుతుందన్నారనీ ముంపు ప్రాంతం అన్నారనీ స్మశానమన్నారని ఎడారి అన్నారనీ సంవత్సరానికి నాలుగు పంటలు పండే ప్రాంతం అన్నారని మరి నేడు ఏ ప్రాతిపదికన అమరావతి ప్రాంతంలో పట్టాలు పంచుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఒకవేళ కోర్టులో తీర్పు అనుకూలంగా రాకపోతే ఈ పేదల పరిస్థితి ఏంటో సమాధానం చెప్పాలి. పేదల జీవితాలతో చెలగాట మారదు జగన్ గారు ఇది మంచిది కాదనీ మిమ్మల్ని మీ ప్రభుత్వాన్ని కూల్చేస్తుందని హెచ్చరించారు.

# మాకినీడి శేషుకుమారి ఆధ్వర్యంలో జనసేనపార్టీలోకి చేరికలు

**పిఠాపురం ( జనస్వరం )** : నియోజవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన రాష్ట్ర అభివృద్ధికై.. జనసేనకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది. అభిమానులు, కార్యకర్తలు బ్రహ్మరథం పడుతున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిఠాపురం మండలం జములపల్లి గ్రామంలో జరిగింది. స్థానిక కార్యకర్తలు, నాయకులు సహకారంతో శేషుకుమారి ప్రతి గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికై పవనన్నకు ఓటు వేసి జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వలని కోరారు. స్తానిక ప్రజలు వారికి ఉన్న సమస్యలు వివరించి పరిష్కారం చేయమని విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాములపల్లి గ్రామం లో దళిత వాడలో యువకులు కొంతమంది జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. వారికి జనసేన కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. జనసేన ప్రభుత్వం వస్తే సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని, జనసేన పార్టీ వ్యూహాలు కరపత్ర రూపంలో వారికి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తప్పనిసరిగా అందరూ గాజు గ్లాసు కి ఓటు వేయాలని కోరారు.



ఈ కార్యక్రమనికి సహకరించిన గ్రామ నియోజవర్గ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోపు సురేష్, గొల్లప్రోలు మండల ప్రెసిడెంట్ అమరాది వల్లి రామకృష్ణ, దడాల ఏసు, రాహుల్, సాదే రవితేజ, సికోలు దొరబాబు, ఎస్ సిద్దు, శివకోటి, వడ్డీ నాగబాబు, కంద సోమరాజు, పెద్దిరెడ్డి భీమేశ్వరరావు, పబ్బినీడి దుర్గాప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ 'ఆహార నిధి'

విశాఖపట్టణం ( జనస్వరం ) : జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయంకై పేద ప్రజల ఆకలి నింపే ప్రయత్నంగా ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ 'ఆహార నిధి' కార్యక్రమం కే.జి.హెచ్ వద్ద శనివారం మధ్యాహ్నం 12 గంటలకి జరిగింది. ఆర్.పి.రాజు(మిస్టర్ లైట్), నీలం రాజు, పసుపులేటి మోహన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ సంయుక్త జికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనసేన దక్షిణ నియోజకవర్గం నాయకులు గోపి కృష్ణ(జి.కె) చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# నారీస్వరం

## ప్రజాస్వామ్యం - యువత - రాజకీయాలు




ప్రజాస్వామిక వ్యవస్థలో రాజకీయ పార్టీలు ప్రముఖ పాత్ర పోషిస్తుంటాయి. ఒక్కో రాజకీయ పార్టీకి కొన్ని సిద్ధాంతాలు ఉంటాయి. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధి కొరకు తమ జెండా, అజెండాలతో ఎన్నికల బరిలో నిలబడి గెలిచి రాష్ట్రాభివృద్ధికి రథసారధులుగా ప్రగతి పథంలో నడిపించే వారధులుగా ఉండాలి. కానీ నేటి రాజకీయాల్లో అవే కొదువ. వారసత్వ రాజకీయాలు, ప్రలోభ రాజకీయాలకు ధీటుగా సామాన్యులు రాజకీయాలు చేసేలా కొత్త శకానికి నాంది పలికింది 'జనసేన పార్టీ'. రాజకీయ పార్టీ మనుగడ సాగించాలంటే ప్రజల ఆదరణతో పాటు చిత్త శుద్ధితో పార్టీ అభివృద్ధికి పాటుపడే పార్టీ కార్యకర్తలు ఉండటం ముఖ్యం. జనసేన పార్టీకి ముఖ్య బలం నిస్వార్థ కార్యకర్తలు ఉండటం. సాధారణంగా రాజకీయాల్లో పేరు ప్రఖ్యాతులు, అర్థ బలం, అంగ బలం ఉన్నవాళ్లే అధికం. జనసేన విషయానికి వస్తే పార్టీ అధినేత, సినీ రంగాన పేరున్న కథానాయకుడు అవడం ఇతర ఏ రాజకీయ పార్టీకి లేని అదనపు అర్హత కోట్ల మందికి అభిమాన పాత్రుడు అవడం ఒక విధంగా ప్లస్ ఒక విధంగా మైనస్. చాలా మంది నేటికి రాజకీయాన్ని వేరుగా, అభిమానాన్ని వేరుగా చూడకపోవటం ఒకింత బాధ కలిగించే విషయం. సినిమా రంగానికి చెందిన ప్రముఖ కథానాయకుడిగా ఆయన మీద అపారమైన ప్రేమను చూపించగలిగే అభిమానం పదిలం. కానీ ఆయనకు వ్యవస్థల పట్ల ఉన్న సామాజిక స్పృహ, ఆలోచనలు, ఆశయాలు వీటిని గుర్తించలేని గుడ్డితనం మీద దురభిమానాల పొరలు కమ్ముకొని ఉన్నాయి.

పార్టీ ఆవిర్భావం నుండి ఏ కార్యక్రమం తలపెట్టినా అది జనం కోసం, సమస్యల కోసం పోరాటమే. ఎన్నికల్లో ఓడినా ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ జనం గుండెల్లో స్థానం ఏర్పరుచుకోవటం అంత సులువు కాలేదు. ఒక్కో ఇటుక పేర్చి ఇల్లు కట్టుకున్నట్లు ఒక్కో పోరాటం ఒక్కో సమస్యను జనం దృష్టితో చూసి అదే దృక్పథంతో పోరాడుతుంది అనే నమ్మకం మెల్లిగా సాధించింది. స్థానం లేదు అనుకొనే స్థితి నుంచి స్థిరంగా నిలకడగా జనం గుండెల్లో స్థానం ఏర్పరుచుకుంది. ఉడుకు నెత్తురు పారే యువత ఉక్కు సంకల్పంలా తోడయ్యారు. జనానికి కష్టం వస్తే జనసేవ అంటూ సాయం చేశారు. అధినేత నడుస్తున్న దారిని విశాలం చేస్తూ నడక సాగిస్తున్నారు. సమస్యలపై ప్రశ్నిస్తున్నారు పోరాటం చేస్తున్నారు. మార్పు రావాలని అధినేత కోరుకుంటే తొలి అడుగులు వేసి సినిమాలను వినోదంగానే చూస్తూ రాజకీయం చేసే యువ జనసైనికులుగా, వీర మహిళలుగా సమస్యలపై ప్రశ్నిస్తున్నారు పోరాటం చేస్తున్నారు. ఈ తరంలో రాజకీయాధికారం సామాన్యులదే అనే దిశగా ప్రయాణం చేస్తున్నారు. 2018 నాటి ప్రజాపోరాటయాత్ర నుండి నేటి కౌలు రైతు భరోసా యాత్ర వరకూ జనసేన ఎపుడూ ప్రజాపక్షమే అని ఋజువు చేస్తున్నది.

లక్ష్యం ఉంటేనే గమ్యం చేరుకోగలం. గమ్యం చేరాలి అంటే చేయి చేయి కలపాలి సంకల్పానికి ఊపిరి పోయాలి. అడుగులన్నీ కలిస్తేనే దూరాన్ని దాటగలం. అభిమానం అడ్డుగోడగా మారి ఆశయాన్ని అడుగు వేయనీయకుండా అడ్డుపడకూడదు. అవరోధాలను దాటుకుంటూ గెలుపు వైపు మన ప్రయాణం సాగాలి.

**- టీమ్ నారీస్వరం**

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక తవ్వకాలను అరికట్టాలి

**గుంటూరు ( జనస్వరం ) :** వేమూరు మండలం కొల్లూరు మండల పరిధిలోని ఇసుక రీచ్ లలో అక్రమ తవ్వకాలతో దొంగిలిస్తున్న ఇసుక దొంగతనం అరికట్టాలని జనసేన పార్టీ నాయకులు కొల్లూరు మరియు వేమూరు పోలీస్ స్టేషన్లో సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోము రౌతు అనురాధ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇసుక పాలసీలో భాగంగా జయప్రకాష్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ వారితో ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో, ఈ ఒప్పందం ఈనెల రెండవ తేదీతో పూర్తి అయిందని, సంబంధిత అధికారులు ఇసుక తవ్వకాలను నిలుపుదల చేయాలని జయప్రకాష్ పవర్ వెంచర్స్ వారికి నోటీసులు ఇవ్వటం జరిగిందన్నారు. అయినా వారిలో స్పందన లేకపోగా, ఇసుక తవ్వకాలు జెసిబిలతో విపరీతంగా తరలిస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని పేర్కొన్నారు. గాజులు లంక, చిలుమూరు ఇసుక రీచ్ లలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను నిలుపదల చేయాలని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.





ఇసుక అక్రమ రవాణాని అరికట్టడంలో పోలీసు వ్యవస్థ విఫలమైందని ఇప్పటికైనా ఇసుక అక్రమ రవాణ ని అరికట్టకపోతే జనసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు.

# వేణుంబాక పంచాయితీలో “మన ఇల్లు – మన జనసేన” కార్యక్రమం

**సూళ్లూరుపేట ( జనస్వరం ) :** దొరవారి సత్రం మండలం వేణుంబాక పంచాయితీలో సుమారు 200 పైగా కుటుంబాలను సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ గారి నాయకత్వంలో జనసేన పార్టీ దొరవారిసత్రం మండల ప్రధాన కార్యదర్శి మణి ఆధ్వర్యంలో మన ఇల్లు – మన జనసేన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి కుటుంబాన్ని కలుస్తూ , స్థానిక సమస్యలు గురించి ప్రజలనే నేరుగా అడగగా నేషనల్ హైవే నుంచి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిని మరియు అంతర్గత సిసి రోడ్లను నిర్మించాలని, అలానే పంట పండించిన రైతులకు గిట్టుబాటు ధర లాంటి పలు సమస్యలను గ్రామస్థులు జనసేన పార్టీ దృష్టికి తీసుకువచ్చారు. ఖచ్చితంగా అధికారులతో పరిష్కార దిశగా చర్చిస్తామని తెలిజేయయడం జరిగింది, అలాగే జనసేన ప్రభుత్వం రాగానే ప్రతి గ్రామాభివృద్ధి దిశగా బలమైన అడుగులు వేస్తామని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పాలనలో మార్పు తీసుకురావాలి అన్న కోణంలో జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి 2024 లో జనసేన పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు



పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయవలసిందిగా ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తడ మండల ప్రధాన కార్యదర్శి పులి దిలీప్ కుమార్, స్థానిక జనసైనికులు మల్లి, రమేష్, సునీల్, వంశీ, హరి, శేఖర్, సురేష్, వీరాస్వామి, అశోక్, శివ, సునీల్, కార్తీక్, కస్తూరయ్య, వర్ధన్ తదితరులు పాల్గొని పవనన్న రావాలి పాలన మారాలి అంటూ నినాదాలు చేశారు.

# జేపీ సంస్థ పై తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన చిల్లపల్లి శ్రీనివాసరావు

మంగళగిరి ( జనస్వరం ) : జనసేన పార్టీ మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు గారు మరియు తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావుఅధ్వర్యంలో జేపీ సంస్థ పేరు అనుమతి అయిపోయిన నిబంధనలకు విరుద్ధంగా గుండిమేడ ఇసుక క్వారీ లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు పై తాడేపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ వారం రోజుల క్రితం గుండిమేడ ఇసుక క్వారీ లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు వెంటనే ఆపాలని డీఎస్పీ గారికి వినతి పత్రం అందించడం జరిగిందని, ఆయన రెండు మూడు రోజుల్లో విచారణ జరిపి నివేదిక అందజేస్తానని తెలియజేశారు. కానీ ఇప్పటికీ వారం రోజులైనా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఇసుక తవ్వకాలు ఆపకుండా వారికి కాపలాగా పోలీసులు ఉంటూ ఇసుక తవ్వకాలు అడ్డుకున్న జనసేన నాయకులను మూడు రోజుల క్రితం అరెస్ట్ చేసి దుగ్గిరాల పోలీస్ స్టేషన్ కు తరలించారు. నేడు ఆంధ్ర రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ చూస్తుంటే వైసీపీ కార్యకర్తల్లాగా, దొంగలకు కాపలాగా ఉంటూ ప్రజల సమస్యలను మాత్రం పట్టించుకోవట్లేదు. జేపీ సంస్థ పేరు అనుమతి అయిపోయిన నిబంధనలకు విరుద్ధంగా గుండిమేడ ఇసుక క్వారీ లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు పై ఈ రోజున తాడేపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగిందని, పోలీసు వారిని మాకు మూడు రోజుల్లోగా విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కోరామన్నారు. జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారం రోజుల నుంచి జరుగుతున్న సంఘటనలన్నీ తెలుసుకున్నారని, ఇప్పటికైనా పోలీసు వారు వెంటనే విచారణ జరిపి అక్రమ ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ నిరసన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ గారే పాల్గొనే అవకాశం ఉంటుందని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, MTMC ఉపాధ్యక్షులు శెట్టి రామకృష్ణ, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి లాల్ చంద్, పెనుమాక గ్రామ అధ్యక్షులు గిరిబాబు, ఉండవల్లి గ్రామాధ్యక్షులు సిగిరిశెట్టి రాజా రమేష్, చిర్రావూరు గ్రామ ఉపాధ్యక్షులు అడపా విజయ్, ఉండవల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి రాము, జనసేన పార్టీ యువ నాయకులు వెంకటేష్, పెనుమాక గ్రామ కమిటీ సభ్యులు, పెనుమాక గ్రామ జనసైనికులు, చిల్లపల్లి యూత్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నరవ గ్రామంలోని సమస్యలపై అధికారులకు వినతిపత్రం



**పెందుర్తి ( జనస్వరం ) :** 88 వార్డ్, నరవ గ్రామంలో గల సమస్యలను జనసేన పార్టీ నాయకులు వబ్బిన జనార్దన శ్రీకాంత్, బొడ్డు నాయుడు, రాడి పెంటరావు సంబంధిత జీవీఎంసీ అధికారులు RO, AE గారు కలిసి సమస్య తీవ్రతను వివరించారు. ఈ సమస్యలను జీవీఎంసీ అధికారులు దృష్టికి చాలాసార్లు తీసుకుని వచ్చామని ఫలితం మాత్రం శూన్యమని అన్నారు. దయచేసి వెంటనే సమస్యలపై (వీధిలైట్లు, మౌలిక వసతులు, మూడు స్మశానవాటికలో హై మస్ట్ లైట్లు ఏర్పాటు) చర్యలు తీసుకోవాలని కోరారు. జనసేన పార్టీ ద్వారా వినత పత్రం ఇవ్వడం జరిగింది. అధికారులు వివరణ ఇస్తూ తప్పకుండా మీ సమస్యలపై తగు చర్యలు తీసుకుంటామని బదులు ఇవ్వడం జరిగింది.

## బడివానిపేటలో పార్టీ బలోపేతం కోసం జనసేన జెండా ఆవిష్కరణ



**ఎచ్చర్ల ( జనస్వరం ) :** ఎచ్చెర్ల మండలం బడివానిపేటలో జనసైనికుల అధ్వర్యంలో పార్టీ బలోపేతం కోసం జనసేన జెండా ఆవిష్కరించిన ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకులు, రాష్ట్ర కార్యనిర్వహణ వైస్ ప్రెసిడెంట్ డా విశ్వక్షేణ్. మండల అధ్యక్షులు శ్రీను ఆ గ్రామానికి నాలుగు జనసేన బెంచీలు, ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతి శ్రీ ఇవ్వటం జరిగింది. విశ్వక్షేణ్ గారు మాట్లాడుతూ వచ్చే ప్రభుత్వం మనదే, మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎచ్చెర్ల నియోజకవర్గ మత్స్యకార ప్రజలకు మీ అందరికీ అండగా ఉంటా! వలసలను ఆపుదాం ఇక్కడే పని కల్పించేలా మనం చేద్దాం అని మాట ఇవ్వటం జరిగింది. అలాగే బడివానిపేటలో మత్స్యకారులకు త్రాగునీరు సమస్య ఎక్కువ ఉండడంతో అమ్మ తో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరం చేద్దామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహి, ఆనంద్, రాజశేఖర్, బాబాజీ జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు.

## మరణించిన జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**అనపర్తి ( జనస్వరం ) :** నియోజకవర్గం బిక్కవోలు మండలం కాపవరం గ్రామనికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు పేలూరి వీరబాబు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని అనపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ఓదార్చడం జరిగింది. వారి కుటుంబానికి 10000 రూపాయలు నియోజవర్గ జనసైనికులు సమకూర్చిన 50 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిక్కవోలు అనపర్తి రంగంపేట మండల అధ్యక్షులు ఇందలవీరబాబు, ఎన్ ఆర్ కే ప్రసాద్ రెడ్డి, గిరిజాల సత్తిబాబు, ఉపాధ్యక్షులు కోరద రామారావు, కామకు అరుణ్ కుమార్, వీర మహిళ వెంకటలక్ష్మి, బిక్కవోలు మండల యూత్ ప్రెసిడెంట్ కొండబాబు, మండల ప్రధాన కార్యదర్శి కొట్టు దుర్గాప్రసాద్, మండల కమిటీ సభ్యులు ముమ్మిడి వీర రాఘవ, బిక్కవోలు గ్రామ శాఖ అధ్యక్షులు తోట సతీష్, జనసేన నాయకులు వడ్లమూరు గోవిందరాజు, హరీష్, శ్రీను, కాపవరం జనసైనికులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో ఈ అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొడదాం



ధర్మవరం ( జనస్వరం ) : సేవ్ ధర్మవరం కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో 38,39 వ వార్డ్ రామ్ నగర్ లో నిర్వహిస్తూ రాష్ట్రంలో మంచి పాలన కావాలంటే జనసేన పార్టీని గెలిపించాలని జనసేన పార్టీ అధికారంలోకి వస్తే చేనేత కార్మికులను, మైనారిటీ సోదరులను బీసీ, ఎస్సీలను, భవన కార్మికులను అన్ని వర్గాల వారిని ఆదుకొని న్యాయం చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి తెలియజేశారు.

# చుక్కల భూమి పరిష్కారం జీవో నెంబర్ 163 విషయంపై కలెక్టర్ కు వినతి

**నెల్లూరు ( జనస్వరం )** : చుక్కల భూమి పరిష్కారం జీవో నెంబర్ 163....విషయం పై కలెక్టర్ గారికి జనసేన పార్టీ తరఫున జనసేన నాయకులు వినతి అందించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ తరఫున నాయకులు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం చెప్పేది కొండంత చేసేది గోరంత అంటే పని తక్కువ మాటలు ఎక్కువ. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాలు ఉన్న చుక్కల భూమిని తాము మొత్తం ఉద్ధరిస్తున్నట్టు, చుక్కల భూముల రైతుల కష్టాలు తనకు మెత్తం తెలిసినట్లు ప్రగల్బాలు సీఎం పలికారు. రాష్ట్రం జిల్లాలో ఉన్న చుక్కల భూములు 72112.46 ఎకరాల్లో జీవోను అనుసరించి 43270 భూములను చుక్కల భూములను ప్రభుత్వ నిషేధిత జాబితా నుంచి తొలగించామని చెప్పి (అంటే 60%) క్షేత్రస్థాయిలో రికార్డులు పరిశీలించగా కేవలం 112 సర్వే నెంబర్ల భూములు మాత్రమే అంటే దాదాపు 25 వేల(25వ శాతం లోపల) ఎకరాలు మాత్రమే లోపల తొలగించింది. ఈ విషయమై గత నాలుగు సంవత్సరాలుగా జనసేన పార్టీ ఆత్మకూరు ఇన్చార్జ్ నళిశెట్టి శ్రీధర్ గారి ఆధ్వర్యంలో కొన్ని రోజులు నిరాహారదీక్ష జరిగింది,రాస్తారోకోలు ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వం చుక్కల భూముల రైతులకు న్యాయం జరగలేదు. రానున్న రోజుల్లో తమకి కావాల్సిన కొన్ని సర్వేల ప్రకారం కాకుండా అందరికీ న్యాయం జరిగేలా జనసేన పార్టీ తరఫున పోరాడుతాం. ఇకపోతే కోట్ల రూపాయల ప్రజాధనం,సమయం వృధా చేస్తూ బటన్ నొక్కడానికి ప్రతి నెలలో సమావేశం అయ్యే సీఎం జగన్ గారు చిన్నప్పుడు ఇళ్ళా నారాయణమ్మ అని ఒక సామెత ఉండేది. ఆవిడకు ఊర్లో ఉన్న వారంతా ఏం చేస్తున్నారో ఎవరితో మాట్లాడుతున్నారో ఎవరెవరితో సంబంధం అంటగడతామో అనే పరిస్థితి తప్పిస్తే తన సొంత ఇంటి విషయమై చూసుకునే పరిస్థితి ఉండదు. బహిరంగ సభలో ప్రజలందరూ గమనిస్తుండగా బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సంబంధాలు అంట కట్టడం,పెళ్లిళ్లు పెటాకులు గురించి మాట్లాడడం హేయమైన చర్య. మీరు నిజంగా వాటి గురించి మాట్లాడాల్సి ఉంటే మా ప్రముఖులు ఉన్నారు వాళ్ళ సమక్షంలో మీ ఇంట్లో జరిగిన ఇట్లాంటి కార్యక్రమాల చర్చించుకోవచ్చు. కేవలం జనసేన పార్టీ అంటే భయంతోనే ఏదో ఒక బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఎలాగూ ఎలక్షన్ కమిషన్ ఎవరో స్థాపించిన పార్టీకి మీరు శాశ్వత అధ్యక్షులుగా ఉండడానిని నిషేధించింది కాబట్టి వైసిపి పార్టీని ఇళ్ళా



నారాయణమ్మ అనే పార్టీని రిజిస్టర్ చేసుకొని దాంతో నడిపిస్తే మంచిది అనేది నా అభిప్రాయం. ఈ ఒక్క విషయంలోనే కాదు వైసిపి ప్రభుత్వం వాగ్దానాలు చేసిన మద్యపానం అమలులో అయితే ఏమి ఉద్యోగాల రూపకల్పన లాటి విషయాల్లో వారు చెప్పింది ఒకటి చేసేదిఒకటి . ఈ సందర్భంగా పనిచేయని వైసీపీ ప్రభుత్వాన్ని పారదోలాల్సిందిగా నేను జనసేన పార్టీ తరఫున పిలుపునిస్తున్నాను. ప్రజల సమస్య సాధికారత పై అవగాహన ఉన్న అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారి ప్రజా ప్రభుత్వం జనసేన పార్టీ ప్రభుత్వం స్థాపించాల్సిన ఆవశ్యకత ఉంది. ఇక నెల్లూరు విషయానికొస్తే వైసీపీ నాయకులు వేళ్లు తిప్పుతూ నేను తలుచుకుంటే నువ్వు ఉండవంటారు,మరొకరు చీరేస్తామంటారు మరి కొందరు బూతులు మాట్లాడుతూ మీడియా లో బహిరంగంగా మాట్లాడడం తో జిల్లాలో సామాన్య ప్రజలు భయాందోళన గురి అవుతున్నారు. లా అండ్ ఆర్డర్ చూడవలసిన అధికారులు ఏం చేస్తున్నారనేది అర్థం కావడం లేదు. ఇటువంటి వారిని మనం ఎంకరేజ్ చేయాల్సిన అవసరం లేదు ప్రజలందరూ కూడా తమ సమస్యల పరిష్కారం చేయగల ప్రత్యాన్యాయ నాయకులను ఎన్నువాల్సిన పరిస్థితులు ఉందని కూడా తెలియజేశారు. ఆత్మకూరు నియోజకవర్గం ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,సిటీ నాయకులు కేతం రెడ్డి వినోద్ రెడ్డి,సూళ్లూరుపేట ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్, సర్వేపల్లి నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు రవికుమార్, హరి రెడ్డి, కావలి నాయకుడు వెంకటరమణ, ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, అమీన్, షాజహాన్, షాజహాన్, మౌనేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# లోకం మాధవి ఆధ్వర్యంలో ఉచిత రక్షిత మంచి నీరు



**నెల్లిమర్ల ( జనస్వరం )** : నియోజవర్గ నాయకురాలు లోకం మాధవి గారి ఆధ్వర్యంలో ఉచిత రక్షిత మంచి నీరు అందించారు. దాహం దప్పికతో అలమటిస్తున్న ప్రజలకు ట్రాక్టర్ ద్వారా ఉచిత మంచి నీటి సరఫరా అందిస్తున్నారు. నీటి రుణం తీర్చుకోలేనిది..నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం కొండరాజు పాలెం గ్రామ ప్రజలు ప్రశంసలు అందించారు. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలు రోజు రోజుకీ శ్రుతిమించిపోతున్నాయి.. అందుకు నిదర్శనమే ఈ కొండరాజు పాలెం గ్రామం.. వైసీపీ నాయకుల మాట వినలేదు అనే ఉద్దేశం తో వేసవి కాలం వేల ఆ గ్రామ లోనీ ప్రజలను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో ఆ గ్రామంలోని మంచినీటి సరఫరా నిలిపివేశారు. ఈ విషయాన్ని గ్రామస్థులు జనసేన నాయకురాలు శ్రీమతి లోకం మాధవి గారి దృష్టికి తీసుకురావటం జరిగింది. వాళ్ళ ఇబ్బందులు చూసి చలించిపోయిన లోకం మాధవి గారు.. పేద కుటుంబాల పై నీటి భారాన్ని నివారించాలి అనే సంకల్పంతో జనసేన రక్షిత మంచినీటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గడిచిన వారం రోజుల నుండి ప్రతీ రోజు లోకం మాధవి గారి ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం ట్రాక్టర్ల ద్వారా రక్షిత మంచి నీరు పంపిణీ చెయ్యటం జరుగుతుంది. ఇటువంటి సేవా దృక్పథంతో మంచి నీరు అందించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జనసేన పార్టీ అధికారంలో లేకపోయినా భారీ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తు, ప్రజలతో ఎప్పుడు మమేకం అయ్యి వారి కష్టాలను తెలుసుకుంటూ వారికి అండగా నిలబడింది అంటే అది ఒక్క జనసేన పార్టీ అని లోకం మాధవి గారి లాంటి నాయకులు ని మేము ఇంతక ముందు ఎన్నడూ చూడలేదని ఇలాంటి వారిని గెలిపించుకుంటామనిజనసేన అంటే ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని మరొక్కసారి

# పిఠాపురం నియోజకవర్గంలో జనసేనపార్టీలోకి చేరికలు

పిఠాపురం ( జనస్వరం ) : మున్సిపాలిటీ 23,24,వ వార్డులలో నుంచి పిఠాపురం వైస్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్ల భీమేశ్వరరావు ఆధ్వర్యంలో పిఠాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి గారి సమక్షంలో వైసిపి, టిడిపి, పార్టీకి చెందిన 25 మంది పెద్దలు, యువకులు జనసేన పార్టీలో చేరారు. ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి మరియు టౌన్ ప్రెసిడెంట్ బుర్రా సూర్యప్రకాశరావు పార్టీ కండువా వేసి సాధనంగా ఆహ్వానించారు. అనంతరం శేషుకుమారి గారు మాట్లాడుతూ త్వరలో ఎలక్షన్ రాకపోతున్నాయి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని యువతులకు పెద్దలకు తెలియజేశారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ రోజురోజుకు పుంజుకుంటుందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి భారీ స్థాయిలో జనసేనలో చేరికలు పెరిగిపోయాయన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన ప్రభంజనం సృష్టించడం ఖాయమని, పిఠాపురం నియోజకవర్గంలో వైసిపి నాయకులు జనసేన తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.



2024 ఎన్నికల తర్వాత వైసిపి పార్టీ ఖాళీ అవుతుందన్నారు. పార్టీలో చేరిన వారు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను అనుగుణంగా పని చేసి రాబోయే రోజుల్లో అధికారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం టౌన్ ప్రెసిడెంట్ బుర్రా సూర్య ప్రకాష్ రావు, టౌన్ మహిళ ప్రెసిడెంట్ కోల దుర్గ, టౌన్ వైస్ ప్రెసిడెంట్ లు కసిరెడ్డి నాగేశ్వరరావు, వేల్పుల చక్రధర్, ప్రధాన కార్యదర్శి, బొజ్జా కుమార్, కార్యదర్శి పబ్బినీడి దుర్గాప్రసాద్, మండల్ ప్రెసిడెంట్ అమరాది వల్లి రామకృష్ణ, పట్టా శివ,గోపు సురేష్, దొడ్డి దుర్గాప్రసాద్, కంద సోమరాజు, మెరుగు ఇజ్రాయిల్, నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# అవినాష్ రెడ్డి అరెస్టు కాకుండా సీఎం జగన్మోహన్ రెడ్డి గారు ఎందుకు అడ్డుపడుతున్నారు

**విజయవాడ ( జనస్వరం )** : జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ తన కార్యాలయం నుంచి విడుదల చేసిన వీడియోలో మాట్లాడుతూ ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్ట్ విషయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి గారు ఎందుకు అడ్డుపడుతున్నారో సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశం పెట్టి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని, సిబిఐ అధికారులు ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి వస్తే రాష్ట్ర పోలీసులు ఎందుకు సహకరించట్లేదని దీని మీద డిజిపి గారు స్పందించాలని కర్నూల్ లోని ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో ఎంపీ అవినాష్ రెడ్డి గూండాలు ఇష్టానుసారం హల్చల్ చేస్తున్నారని, మీడియా మీద దాడులు చేస్తున్న శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఎందుకు డిజిపి గారు ఇవన్నీ నియంత్రించలేకపోతున్నారని, ఒక కేసులో అనేక ఆరోపణలు వుండి అనేక అనుమానాలు ఉన్నటువంటి అవినాష్ రెడ్డి లాంటి ఒక క్రిమినల్ వ్యక్తికి ఈ రాష్ట్ర డిజిపి గారు అండగా నిలబడుతున్నారని, పోలీసులు దీనికి సమాధానం చెప్పాలని, జగన్మోహన్ రెడ్డి గారు కూడా ఎందుకు అవినాష్ రెడ్డిని రక్షించే ప్రయత్నాలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని, అవినాష్ రెడ్డికి నిజంగా వివేకానంద రెడ్డి హత్యతో సంబంధం లేకపోతే ఎందుకు సిబిఐ విచారణకు హాజరవ్వటానికి భయపడుతున్నారని, నిజంగా మీకు ఈ హత్య కి సంబంధం లేకపోతే సిబిఐ అధికారులు ఎందుకు అరెస్ట్ చేస్తారని, దీనికి మీరు సమాధానం చెప్పాలని వివేకానంద రెడ్డి హత్య కేసు మీ కుటుంబం చుట్టూ తిరుగుతా ఉందంటేనే ఈ హత్యతో మీకు



సంబంధం ఉందని తెలుస్తోంది అని, ఈ విషయం మీ సోదరి సునీత రెడ్డినే సూటిగా అనేకసార్లు తెలిపారని, ఈ హత్య తో అవినాష్ రెడ్డికి సంబంధం లేకుంటే ఆయన ఎందుకు పారిపోతున్నారని, అతనిని రక్షించే ప్రయత్నం జగన్ మోహన్ రెడ్డి గారు ఎందుకు ప్రయత్నం చేస్తున్నారని దీనికి మీరు సమాధానం చెప్పాలని, గతంలో బ్యాన్ లో ఉన్నటువంటి నార్కో ఎనాలసిస్ టెస్ట్ ని మళ్లీ ప్రత్యేకమైన అనుమతి తీసుకుని అవినాష్ రెడ్డి మీద నార్కో ఎనాలసిస్ టెస్ట్ చేసి వాస్తవాలు బయటకు తీసుకురావాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని, మీడియా మీద పదే పదే దాడులు చేసినటువంటి అవినాష్ రెడ్డి గూండాలని నియంత్రించకపోతే ఈ సమాజంలో ఇటువంటి గూండాలు ,రౌడీలు మర్డర్ లు, దౌర్జన్యాలతో చెలరేగిపోయే ప్రమాదం ఉందని , తక్షణమే కర్నూల్ లో వైసిపి గుండాల్ని అవినాష్ రెడ్డి రౌడీలను నియంత్రించి శాంతిభద్రతలను పరిరక్షించాలని, సిబిఐకి మీరు సంపూర్ణ మద్దతు అందించాలని అన్నారు.

## జయరాం రెడ్డి పైన అక్రమ కేసులను ఖండించిన బాల్యం రాజేష్

**అనంతపురం ( జనస్వరం )** : అనంతపూర్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి మీద YCP నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేసి అక్రమ కేసులను నమోదు చేస్తున్నారని జనసేన నాయకులు బాల్యం రాజేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్యాకేజీ తీసుకున్నారంటే దమ్మున్న వైసిపి నాయకులు ఎవరైనా నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటాను. ఒక సామాన్య ఓటరుగా చెప్తున్నా మీ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి నిరూపణ చేసి మాట్లాడండి అసత్య ఆరోపణలు చేసి ప్రజల్లో సానుభూతి పొందాలని ఉద్దేశంతోనే మీరు జనసేన పార్టీ పైన పవన్ కళ్యాణ్ పైన బురద చల్లాలని చూస్తున్నారు. అసత్య ప్రచారాలు మీరు ఎన్ని మాట్లాడినా చెల్లుబాటు అవుతుంది అని అనుకోకండి. సామాన్య ప్రజలు అన్ని గమనిస్తూ ఉన్నారు వచ్చే ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెబుతారు ఓటర్లు. జయరాం రెడ్డి గారు మురళీకృష్ణ గారిపై అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని పోలీస్ శాఖ వారిని కోరుతున్నామన్నారు. నీతి నిబద్ధత సమాజసేవ కలిగిన జయరాం రెడ్డి గారు కరోనా సమయంలో అనంత ప్రజలకు ఎంతగానో సేవ చేసిన వ్యక్తి ఆయన అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులు సమాజంలో జరిగే చెడుపై పోరాటం



చేసి మీ విలువలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు. కులాలను అడ్డుపెట్టుకొని మాట్లాడటం ఫ్యాషన్ అయిపోయింది. ఈ మధ్య వైసిపి వాళ్లకు 200 రోజుల నుంచి ఇంటింటా జనసేన కార్యక్రమం ద్వారా ప్రజల్లో మమేకమై ప్రజల్లో జనసేన పార్టీ మరింత బలంగా ఎక్కడ వెళ్తుందో అని చూసి ఓర్వలేక ఎక్కడ వాళ్ళ ఓటమి భయంతో మా నాయకులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారన్నారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రభంజనాన్ని మీరు అడ్డుకోలేరు అనేది తెలుసుకోవాలని హెచ్చరిస్తున్నాము. అధికారాన్ని అడ్డుపెట్టుకొని మీరు మాపై ఎన్ని చేసినా చూస్తూ కూర్చోమన్నారు.

## జర్నలిస్టులపై భౌతికదాడులకు పాల్పడిన వైసిపి రౌడీలను వెంటనే అరెస్టు చేయాలి

**పత్తికొండ ( జనస్వరం )** : జర్నలిస్టు జేఏసీ ఆధ్వర్యంలో విలేకరులపై కడప ఎంపీ అవినాష్ రెడ్డి అనుచరులు దాడి చేయడాన్ని ఖండిస్తూ, స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగు స్తంభాల కూడలి వరకు ర్యాలీ, నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం జర్నలిస్ట్ జేఏసీ సభాధ్యక్షులు సాలరంగడు ఆధ్వర్యంలో నాలుగు స్తంభాల కూడలి దగ్గర జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు సిజి రాజశేఖర్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో మీడియా మిత్రులకు భద్రత పూర్తిగా కరువయిందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సారథిగా ఉండే మీడియా మిత్రులపై భౌతిక దాడులకు పాల్పడం చాలా సిగ్గుచేటు, అనడానికి ప్రత్యేక నిదర్శనమన్నారు. కర్నూల్ లో మీడియా ప్రతినిధులపై భౌతిక దాడులు చేయడం చాలా సిగ్గుచేటు, కడప ఎంపీ అవినాష్ రెడ్డి తల్లి కర్నూల్ లోనే విశ్వభారతి ఆసుపత్రిలో చేర్పించిన సంగతి తెలిసిందే, సోమవారం తను విచారణకు రాలేనంటూ సిపిఐకి అవినాష్ లేఖ రాయడంతో, సిబిఐ అధికారులు కర్నూలుకు వస్తున్నట్లు ప్రచారం జరగడంతో, స్థానిక మీడియా ప్రతినిధులు విశ్వ భారతి హాస్పిటల్ దగ్గర కవరేజ్ కోసం వెళ్లారు. మీడియా




ప్రతినిధులను చూసిన అవినాష్ అనుచరులు 15 మంది రౌడీలు మీడియా మిత్రులపై ఎవరు నువ్వు, నీది ఏ పేపర్, ఏ ఛానల్ అని ప్రశ్నిస్తూ, బూతులు తిడుతూ విలేకరుల సుమారు పదిమంది లాక్కెళ్ళి విచక్షణారహితంగా కొట్టడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ఎవరైతే మీడియా మిత్రులపై దాడికి పాల్పడ్డారు వారందరిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని, జనసేన పత్తికొండ నియోజకవర్గం తరఫున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## 60 వేల విలువ గల త్రాగునీటి మోటార్ వితరణ చేసిన అతికారి దినేష్

**రాజంపేట ( జనస్వరం )** : రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండల పరిధిలోని షికారుపాలెం గ్రామస్తుల అభ్యర్థన మేరకు 60 వేల రూపాయలు విలువ గల త్రాగునీటి మోటారునీ రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ చేతుల మీదుగా అందజేశారు. రాజంపేట వీర మహిళ రెడ్డి రాణికి షికారు పాలెం గ్రామస్తులు మాకు త్రాగునీటి సదుపాయం లేదు అన్న విషయాన్ని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. మాకు త్రాగునీటి మోటర్ ను ఏర్పాటు చేస్తే గ్రామస్తుల దాహతి తీర్చిన వారు అవుతారని రెడ్డి రాణిని అభ్యర్థించారు. ఈ విషయాన్ని రెడ్డిరాణి రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించిన దినేష్ 30 వేల రూపాయలు తాగునీటి మోటర్ కు ఆర్థిక సహాయం అందించారు. మిగతా 30 వేల రూపాయలు దాతల సహాయంతో సమకూర్చిన రెడ్డి రాణి వెనువెంటనే 60 వేల విలువగల త్రాగునీటి మోటారును ఏర్పాటు చేసి గ్రామస్తుల దాహతి తీర్చడానికి దోహదపడ్డారు. ఈ త్రాగునీటి మోటారు సమకూర్చి గ్రామస్తుల త్రాగునీటి సమస్య తీర్చినందుకు జనసేన పార్టీ నాయకులు చేస్తున్న సహాయ కార్యక్రమాల పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు



## నిర్విరామంగా అనంతపురంలో ఇంటింటా జనసేన కార్యక్రమం

**అనంతపురం ( జనస్వరం )** : అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం నియోజకవర్గం లింగమయ్య కాలనీ, భవాని నగర్ నందు "ఇంటింటా జనసేన" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కుంటిమద్ది జయరాం రెడ్డి అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, దేవరాయల విజయ్, భవాని నగర్ మంజునాథ్, కిరణ్, కుమార్, వెంకటరమణ ప్రసాద్ బాల కార్తీక్, ముకుంద, వెంకట సాయి కృష్ణ, ధీరజ్, ఇమ్రాన్, సాయి, ప్రవీణ్ కుమార్, రషీద్, నారాయణ నాయక్, సురేంద్ర, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ణ, ప్రసన్న నాయక్, రాజు, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రణీత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తణుకులో జనంలోకి జనసేన జనం కోసం జనసేన కార్యక్రమం

**తణుకు ( జనస్వరం )** : పట్టణంలోని 27వ వార్డు నుండి తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలను, ఆశయాలను రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన సేవలను తెలియజేశారు. మీడియాతో విడివాడ రామచంద్రరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రాక్షస పాలన ఉందనడానికి




నిదర్శనం తుళ్లూరు రైతులపై పోలీసులు అతి దారుణంగా లాటి చార్జ్ చేయడం ఆడవారిని కూడా ఈడ్చుకుంటూ వెళ్లడం చాలా దారుణం అని అన్నారు అధికారి పార్టీ వారు ప్రతిపక్షం వారు పవన్ కళ్యాణ్ గారిని ఇష్టానుసారంగా మాట్లాడిన రైతుల కోసం నిలబడి ఆయన కష్టార్జితం మరణించిన కవులు రైతులకు సాయం చేసిన ఏకైక స్వార్ధం లేని నాయకుడు ఎవరన్నా ఉన్నారంటే అది పవన్ కళ్యాణ్ అని విడివాడ రామచంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు టౌన్ జనసేన పార్టీ అధ్యక్షులు కొమిరెడ్డి శ్రీనివాస్. తణుకు టౌన్ యూత్ అధ్యక్షుడు గర్రె తులసీరామ్. తణుకు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు చిక్కాల వేణు. ఇరగవరం మండలం పార్టీ అధ్యక్షులు ఆకేటి కాశి, 26వ వార్డు జనసేన నాయకులు రెల్లు పండు, రెల్లు చందు, దుర్గేష్ మరియు టౌన్ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ, జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీ తామరపు నరసింహారావు, తణుకు నియోజకవర్గంలో లీగల్ సెల్ సెక్రెటరీ కొయ్యల విజయ్ కుమార్, దువ్వ గ్రామం జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, చిన్ని, తూర్పు విప్పర్రు గ్రామం జనసేన పార్టీ అధ్యక్షుడు కటికి రెడ్డి శ్రీనివాస్, కురసాల శ్రీనివాస్, జవ్వాది ప్రసాదు, శివటం శీను, సతీష్, వీర మహిళలు సునీత, ఎండ్రా రత్న, జ్యోతి కామవరపు, రూప మరియు జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనంత అభివృద్ధిని మరిచిన అనంత వెంకట్రాం రెడ్డి : అనంత జనసేన నాయకులు

అనంతపురం ( జనస్వరం ) : అనంతపురము నగరంలోనే స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న డంప్ యాడ్ ను జనసేన అనంతపురం అర్బన్ ఇంచార్జ్ టి.సి. వరుణ్ పరిశీలించారు. మీడియాతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పాలకులు మారుతున్న డంపింగ్ యార్డ్ మారలేదు.. పేరుకు మాత్రమే మారుస్తామని ప్రజలను మభ్యపెడుతున్నారు. జనాభాని దృష్టిలో పెట్టుకుని డంపింగ్ యార్డ్ ని జనావాసాలకు దూరంగా తరలించాలి. వేల కొద్దీ వేస్తున్న చెత్త వల్ల యార్డ్ పరిసరాల్లో జనాలు ఉండలేక పోతున్నారు. ఈ ప్రభుత్వం వెంటనే డంపింగ్ యార్డ్ ని మార్చి చెత్తను రీసైక్లింగ్ చేసే విధంగా ఇప్పుడు ఉన్నటువంటి ఆధునికమైన నైపుణ్యంతో కలిగిన మిషనరీని అందుబాటులోకి తెచ్చి ప్రజలకు విముక్తిని కల్పించాలన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మరియు నగర మేయర్ వివరణ ఇవ్వాలి. లేని పక్షాన జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి శ్రీకారం చుడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, రాప్తాడు ఇంచార్జ్ పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రాపా ధనంజయ్, సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు ఆవుకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, నగర కార్యదర్శిలు మురళి, సంపత్, ఆకుల అశోక్ మరియు నాయకులు చరణ్, వడ్డే వెంకటేష్, హిద్దు, నౌషాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా తిరుగుతున్న జయరాం రెడ్డిపై వైసీపీ అక్రమ కేసులా ???



**అనంతపురం ( జనస్వరం )** : జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి గారు గత 200 రోజులుగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అనంతపురం నగరమంతా తిరుగుతూ, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో దాదాపు 2 లక్షల మంది పైచిలుకు ప్రజలను కలిసి జనసేన పార్టీ ఆవశ్యకతను తెలియజేస్తూ వచ్చే ఎన్నికలలో జనసేన పార్టీని గెలిపించమని ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమం వలన తమ ప్రభుత్వ పనితీరును దాని వైఫల్యాలను జనానికి బట్ట బయలు చేస్తున్నారని, ఈ కార్యక్రమం వలన జనంలో తమ ప్రతిష్ట అడగంటిపోతుందని భయంతో దుర్బుద్ధితో అనంతపురం ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి మరియు వైసీపీ అధిష్టానం అందరూ కలిసి కుట్రపూరితంగా శ్రీదేవి తదితర YCP మహిళా కార్యకర్తలను రెచ్చగొట్టి వారిచేత జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, మురళీకృష్ణ, విజయ్ కుమార్ పైన తప్పుడు సమాచారంతో కంప్లైంట్ ఇచ్చారు. ఆ సందర్భంలో శ్రీదేవి తదితరులు మాట్లాడుతూ జయరాం రెడ్డి గారి ఇంటికి దూరుతామని, రోడ్లలో తిరగనియ్యమని, తమ నాయకునికి వ్యతిరేకంగా మాట్లాడితే అంతు తేలుస్తామని, జయరాం రెడ్డి కి ఏమైనా జరగొచ్చు అని డీఎస్పీ ఆఫీసు ముందు మీడియా సమక్షంలో అభ్యంతరకర భాషలో పరుష పదజాలంతో జనసేన కార్యకర్తలని బయోత్పన్నానికి గురి చేసే విధంగా మాట్లాడినారు. శ్రీదేవి తదితర వారిపైన తగిన చర్యలు తీసుకుని తక్షణమే పై వారి పైన క్రిమినల్ కేసు రిజిస్టర్ చేసి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జనసేన కార్యకర్తలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేసుకుంటున్నామని జనసేన నాయకులు కోరుతున్నారు.

## హిందూపురం జనసేన నాయకుల అరెస్టును ఖండించిన జయరాం రెడ్డి



**అనంతపురం ( జనస్వరం )** : హిందూపురం నియోజకవర్గంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని మరియు ప్రతిపక్ష నాయకుల్ని కించపరుస్తూ బహిరంగ ప్రదేశాల్లో బ్యానర్లు వెలిశాయి. ఈ నీచ, దుర్మార్గ చర్యను ఖండిస్తూ హిందూపురం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి ఆకుల ఉమేష్ మరియు కొంతమంది జనసేన నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి, బహిరంగ ప్రదేశాలలో ఇటువంటి నికృష్టమైన బ్యానర్లను తొలగించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కొంతమంది వైసిపి నాయకులు హిందూపురం పోలీసు వారి పైన ఒత్తిడి తెచ్చి రాత్రంతా హిందూపురం జనసేన నాయకులను, కార్యకర్తలను అక్రమంగా నిర్బంధించి, క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దుర్మార్గమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం వ్యతిరేకిస్తున్నాం. బహిరంగ ప్రదేశాల్లో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేలాగా, రెచ్చగొట్టే విధంగా నీచ, నికృష్టమైన బ్యానర్లు ప్రదర్శించి సమాజానికి ఏం సందేశమిద్దాం అనుకుంటున్నారు? ప్రజలకు వివరించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. కేవలం వైసిపి నాయకులకు కార్యకర్తలకు మాత్రమే మనోభావాలు ఉంటాయా? ఇతర పార్టీల నాయకులకు కార్యకర్తలకు మనోభావాలు ఉండవా? ఇతర పక్షాలను రెచ్చగొట్టి సమాజంలో ఉద్రిక్తతలు సృష్టించి డైవర్ట్ పాలిటిక్స్ లో భాగంగా పబ్బం గడుపుకుందామంటే చూస్తూ ఊరుకోమని ఊరుకోమని హెచ్చరిస్తున్నామని అన్నారు..

## ఉపాధిహామీ పథక కూలీలకు దాహార్తిని తీర్చిన లోకం మాధవి



**నెల్లిమర్ల ( జనస్వరం )** : పూసపాటి రేగ మండలం రెల్లివలస గ్రామంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న వారి దగ్గరకి వెళ్లి లోకం మాధవి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లోకం మాధవి మాట్లాడుతూ ఈ జగన్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలలోని ప్రజలు చితికిపోయారని, ప్రభుత్వ పథకాలు కొంతమంది ప్రజలకే చేరువవుతున్నాయి అని అన్నారు. అలాగే రైతాంగం ఎంతో అప్పుల పాలయ్యి మనోవేదనకి గురవుతున్నారని, ఇలాంటి పాలన పోయి, ప్రజా పాలన రావాలి అంటే ప్రజలు మొత్తం ఏకతాటిగా పవన్ కళ్యాణ్ గారికి వచ్చే ఎన్నికల్లో మద్దతు తెలియజేయాలని లోకం మాధవి కోరారు. ఈ కార్యక్రమం లో గుడివాడ జమ్మిరాజు మరియు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సీనియర్ కార్యకర్త S.I కోచింగ్ కు చిలకం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం



**ధర్మవరం ( జనస్వరం )** : ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలంకు చెందిన జనసేన పార్టీ సీనియర్ కార్యకర్త మందల మధుసూదన్ S.I ఫిలిమ్స్ క్వాలిఫై అవ్వడంతో చిలకం మధుసూదన రెడ్డి తనను మెచ్చుకొని పోలీస్ కోచింగ్ కు రూ 10,000 వేల రూపాయలు డబ్బులు ఇచ్చారు. కోచింగ్ కు వెళ్లిన పని విజయవంతం చేసుకుని తిరిగి రావాలని దీవించడం జరిగింది. దీంతో మందల మధుసూదన్ ఎంతో సంతోషపడి చిలకం మధుసూదన రెడ్డికు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## వృద్ధాశ్రమంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం



**ఎమ్మిగనూరు ( జనస్వరం )** : తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ ఎమ్మిగనూరు తాలూకా మెగా ఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతివారం అల్పాహారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక వేదాస్ విద్రాసనం నందు సుమారు 30 మంది వృద్ధులకు అనాథ పిల్లలకు అల్పాహారా పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ సాగర్ మాట్లాడుతూ సేవాకార్యక్రమం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తమకు తోచిన విధంగా మూడు వారాలుగా అల్పాహారం అన్నదానం కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. రాబోయే రోజులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు.

## పేదలు ఎవరు ? పెత్తందారులు ఎవరు ? ఫ్లెక్సీలపై గళమెత్తిన నెల్లూరు జనసేన నాయకులు



నెల్లూరు ( జనస్వరం ) : జ్యోతిరావు పూలే సర్కిల్ వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా స్థానిక నగర సీఐ అడ్డుకున్నారు.వైసిపి వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలకు లేని అభ్యంతరం మాకు ఎక్కడి నుంచి వచ్చింది. జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ నిలదీశారు.ఎంతసేపటికి ఒప్పుకోపోవడం తో రెండు రోజుల్లోగా ఈ ఫ్లెక్సీలు తొలగించకపోతే జనసేన పార్టీ తరఫున నిరసన ఉధృతం చేస్తాము.ప్రతి ఫ్లెక్సీ పక్కన జనసేన ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. 450 కోట్ల రూపాయల ఆర్థిక నేరం మోపబడి,వేల కోట్ల పైబడి సంపాదన కలిగి ఉన్న జగన్ పేదల పెన్నిదా..? సొంత సంపాదన నుంచి పేదలకు ఏనాడు ఒక రూపాయి ప్రజలకు ఇచ్చినట్టు లేదు. స్థానికంగా ఇసుక గ్రావెల్ రూపంలో అక్రమంగా దోచుకు తింటున్న పెత్తందారులు వైసీపీకి నాయకులు కాదా...? ప్రజలను పల్లకిలో కూర్చోబెట్టడానికి వచ్చిన మా నాయకుడు ఎవరి పల్లకి మోయడానికి సిద్ధంగా లేరు.. కోట్ల రూపాయల సొంత సంపాదిన నుంచి పేద ప్రజలకు పంచిస్తున్న మా పవన్ కళ్యాణ్ గారిని విమర్శిస్తే సాయిలు మీకు లేదని జనసేన నాయకులు అన్నారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ నిరసన చేపట్టారు. నగరంలో పలుచోట్ల పెద్దలకు పెత్తందారులకు జరిగే యుద్ధం అంటూ జగన్ ఫ్లెక్సీల పై నిరసన ప్రదర్శిస్తూ పాపం పసివాడు అనే జగన్ ఫ్లెక్సీ ఏర్పరచి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు ఎవరు పెత్తందారులు ఎవరు అనేది ప్రజలు తెలుసుకోకుండా లేరు. రాష్ట్రం మొత్తం మీద ఇసుక గ్రావెల్, సిలికాన్ అక్రమ మైనింగ్ తో సంపాదిస్తూ ప్రజా ధనం దోచుకుంటుంది వైసిపి నాయకులు పెత్తందారులు కాదా..? పేదల భూముల అక్రమంగా దోచుకుంటున్నది వైసీపీ పెత్తందారులు కాదా..? జనసైనికుల మనోభావాలు దెబ్బతీస్తూ ఏర్పరిచిన పోస్టర్లకు పోస్టులకి అభ్యంతరం వ్యక్తపరుస్తూ అధికారులు కలవడం జరిగింది. ఈ రెండు మూడు రోజుల లోపల ఇక ఈ ఫ్లెక్సీలు తీసివేస్తే సరసరి లేకపోతే ఎక్కడెక్కడ అయితే ఈ ఫ్లెక్సీల ఏర్పాటు చేసారో మేము కూడా ఫ్లెక్సీల ఏర్పరిచే హక్కు మాకు ఉందని తెలియపరుస్తాము. నగర ఎమ్మెల్యే పలుమార్లు ఫ్లెక్సీల నిషేదం గురించి ప్రస్తావించారు. ఈరోజు ఏ ఉద్దేశంతో ఫ్లెక్సీలు నగరంలో పలుచోట్ల ఏర్పాటు చేశారు. తమ పెత్తందారుల ఫ్లెక్సీలు మాత్రం ఎక్కడైనా వేయచ్చు ఇంక మరి ఎవరూ వెయ్యకూడదనేది దీని అర్థమా అనేది తెలియడం లేదు. అణగారిన వర్గాల ప్రజలను పూల పల్లకిలో వచ్చిన నాయకుడే మా పవన్ కళ్యాణ్ పేద బలహీన బడుగు వర్గాలకు చెందిన వారందరికీ రాజ్యాధికారం అందే విధంగా ప్రయత్నిస్తున్న తమ నాయకుడి పై బురద జల్లాలని చూస్తే సహించలేదు. ప్రత్యేక హోదా విషయంలో కేంద్రం మెడల్ల వంచుతానని చెప్పి కేంద్రాన్ని తలదించుకుని పల్లకిలో మోస్తుంది మీ వైసీపీ నాయకులు కాదా..గుర్తు చేస్తున్నామని తెలియపరిచారు.

## వేలకోట్ల ప్యాలెస్ లు ఉన్న పేదవాడు ఎవరు? అధికార మదంతో ఉన్న పెత్తందారు ఎవరు?

**పుట్టపర్తి ( జనస్వరం )** : జనసేన పార్టీ కొత్తచెరువు మండల అధ్యక్షుడు పూల శివప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రిలీజ్ చేసిన పోస్టరు ద్వారా పేదలకు పెత్తందాలకు మధ్య యుద్ధం అని పెట్టాడు. ఇందులో పవన్ కళ్యాణ్ గారిని కించపరిచేలాగా అందులో ఉంచారు. హిందూపురం పట్టణంలో దీనిని బ్యానర్ వేసి జనసేన నాయకులను జనసైనికులను రెచ్చగొట్టేలా చేశారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జి ఐన మా నాయకులు ఆకుల ఉమేష్ గారు స్పందించి అధికారులకు తెలియపరచడం జరిగింది. అక్కడ వారు తేసివేయకపోవడంతో అక్కడ ఉన్న కార్యకర్తలు అభిమానులే దానిని తీసేశారు. అక్కడ ఉన్న నాయకులు అధికార మదంతో మా నాయకులపై కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారు. అంతేకాకుండా పోలీస్ స్టేషన్లో ఉండగానే వందమంది దాకా వెళ్లి పోలీసులపై దుర్భాషలాడి జనసేన నాయకుల్ని కొట్టడానికి వెళ్లారు. దీనిని జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గం తరఫున ఖండిస్తున్నామన్నారు. ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేలేదు కాబట్టే ఈ విధంగా ప్రతిపక్ష పార్టీలను రెచ్చగొట్టి లబ్ధిపొందాలని చూస్తున్నారు. పేదలైన ప్రజలకు పెత్తందారులైన మీకు జరుగుతున్న యుద్ధమిది వచ్చే ఎన్నికలలో మీకు బుద్ధి చెబుతారని తెలియజేస్తున్నామని తెలియజేశారు.



# మనోభావాలు దెబ్బతీసే ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలి



**విజయనగరం ( జనస్వరం )** : పట్టణంలో పలు ప్రధాన కూడళ్లలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు కు పల్లకి మూస్తున్నట్లు ముఖ్యమంత్రి జగన్ ఫోటోతో పేదలకి పెత్తందారులకి మధ్య జరిగే యుద్ధం అని జనసైనులకు, పవన్ అభిమానుల మనోభావాలను కించపరిచేలా వేసిన ఫ్లెక్సీలు తక్షణమే తొలగించాలని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయాన్నే పట్టణంలో వెలసిన ఈ ఫ్లెక్సీలు ప్రజల్లో చర్చినీయాంశంగా మారడంతో జనసేన నాయకులు గురాన అయ్యలు అడిషనల్ సూపరెండెంట్ అఫ్ పోలీసు ఆస్మా పర్వీన్ వారికి పేరూ ఊరూ లేని ఈ ఫ్లెక్సీలు తక్షణమే తొలగించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఫ్లెక్సీలు వేయించే తీరు చూస్తుంటే వైఎస్సార్సీపీ దిగజారుడు రాజకీయాలకు ఎంత పాల్పడుతుందో అర్ధమౌతుందని,అధికారం పోతుందని భయంతో, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం రోజురోజుకూ సన్నగిల్లుతున్న తరుణంలో వేసిన ఫ్లెక్సీల్లో.. ఎవరూ వేయించారో చెప్పుకోలేక అటు.. ఇటు కాకుండా చులకన రాజకీయాలు చేస్తున్నారని అధికార పార్టీపైన,స్థానిక వైఎస్సార్సీపీ నేతలపై ధ్వజమెత్తారు. జనసేనకు అధికారం లేకపోయినా, ఒక్క ఎమ్మెల్యే లేకపోయినా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిత్యం ప్రజల పక్షాన నిలబడి చేస్తున్న సేవలను చూస్తూ ఓర్వలేక ఇటువంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని అన్నారు. ఇటువంటి చర్యలవలన జనసైనుకులకు, పవన్ అభిమానుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉన్నందున, ఇటువంటి సమయాల్లో శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందని, తక్షణమే ఈ ఫ్లెక్సీలను తొలగించాలని, లేదంటే జనసేన పార్టీ మనోభావాలను కాపాడుకునేందుకు అధికారపార్టీకి జనసేన తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వానికి,జగన్ కు వ్యతిరేకంగా ఎవరైనా సోషల్ మీడియా పోస్టులు పెడితే సి.ఐ.డి కేసులు పెడుతున్నారని.... అదే విధంగా ఇప్పుడు ప్రతిపక్ష నేతలని కించపరిచే విధంగా ఫ్లెక్సీలు పెట్టిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఆదాడ మోహనరావు, ఎంటి రాజేష్, పవన్ కుమార్, బాబు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ను అగౌరపరిచేలా ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని వినతిపత్రం



**విజయనగరం ( జనస్వరం )** : నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు పల్లకి మోసినటువంటి ఫొటోస్ ఫ్లెక్సీస్ విజయనగరం నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరిగింది. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మానోభావలు దెబ్బ తినేలా ఉన్నాయని దీనిపైన తగును చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ కార్యాలయం ఎస్పి ఆఫీస్ కిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ పాలవలస యశస్వి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ సెల్ విజయనగరం నియోజకవర్గ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు సారికి మురళి మోహన్, మజ్జి శివ శంకర్, యర్నాకుల చక్రవర్తి, దాసరి యోగేష్, రామకృష్ణ, చంద్ర నాయుడు, రాజేష్, నియోజకవర్గ జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పత్తికొండకు ఏం చేశావని వస్తున్నావ్ జగన్ రెడ్డి ? : CG రాజశేఖర్



**పత్తికొండ ( జనస్వరం )** : పత్తికొండ జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు CG రాజశేఖర్ మాట్లాడుతూ సీఎం గారు మా పత్తికొండ నియోజకవర్గం అత్యధికంగా వెనకబడిన నియోజకవర్గం మా నియోజకవర్గంలో ఒక గ్రామంలో ఒక సమస్య ఉంది. మీకు చేతనైతే గ్రామాల్లో త్రాగునీరు సాగునీరు అందించండి, రైతులు సంతోషపడతారు ఆనందిస్తారు. నిరుద్యోగ సమస్య తీర్చాలంటే ఇండస్ట్రీలు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయించండి యువతకి ఉపాధి దొరుకుతుంది. అంతేకానీ మీరు మా పత్తికొండకు రావాల్సిందే రైతు భరోసా బటన్ నొక్కడడానికి కాదని ధ్వజమెత్తారు.

మీరు మా పత్తికొండ నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతనే పత్తికొండకు రావాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

1. టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తాం అన్నారు ఇంతవరకు ఎందుకు చేయలేదు?
2. మండలానికి ఒక కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామన్నారు మీరు ఏ ఒక్క మండలంలోనైనా ఒక్క కోల్డ్ స్టోరేజ్ అయిన ఏర్పాటు చేశారా?
3. చెరువులకు పిల్ల కాలువలు ద్వారా నీరు ఇస్తాం అన్నారు మీరు ఈ నాలుగు సంవత్సరాలలో ఎక్కడ ఎక్కడ అందించారో చెప్పాలి?
4. పింఛన్ వయసు 45 సంవత్సరాలకే తగ్గించి పింఛన్ మంజూరు చేస్తామన్నారు మీరు ఎందుకు మాట నిలబెట్టుకోలేకపోయారు?
5. మద్దికేర, తుగ్గలి, కృష్ణగిరి మధ్యలో రెండు రిజర్వాయర్లు ఏర్పాటు అన్నారు, ఇంతవరకు ఎక్కడ ఏర్పాటు చేశారు?
6. మా పత్తికొండ నియోజకవర్గం లో పాలిటెక్నిక్ కళాశాల లేదు, ఇంతవరకు శంకుస్థాపన కూడా చేయలేదు? సంవత్సరానికి 2000 మంది పైగా విద్యార్థులు టెన్త్ క్లాస్ అయిపోయిన తర్వాత పాలిటెక్నికల్ చేయాలంటే అందుబాటులో లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు,

కావున మీరు ఇచ్చిన వాగ్ధానాలు నెరవేర్చిన తర్వాత మా పత్తికొండకు రావాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఇచ్చిన హామీలు జగన్మోహన్ రెడ్డి గారు మర్చిపోయినట్లున్నారు కావున జగన్మోహన్ రెడ్డికి జనసేన పార్టీ తరపున గుర్తు చేస్తున్నాం. మాకు మా పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి చెందడమే మా ప్రధాన లక్ష్యం. జగన్ మోహన్ రెడ్డి గారు మీరు ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు ప్రజా సంకల్ప యాత్రలో మీరు ఏ విధంగా అయితే ప్రజా సమస్యలు అందరిని తెలుసుకున్నారు, కానీ ఇంతవరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేకపోయారు. కావున మీరు మా పత్తికొండ నియోజకవర్గం వచ్చే అర్హత మీకు లేదని మా పత్తికొండ నియోజకవర్గం జనసేన పార్టీ తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. కావున మీరిచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతనే మా పత్తికొండలో అడుగు పెట్టాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు, ఇస్మాయిల్, నూర్ భాషా, వీరేష్, ఎర్రి స్వామి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు సిటీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ



**నెల్లూరు ( జనస్వరం )** : నెల్లూరు నగరంలోని స్థానిక ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు ఎండ వేడిమికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న వ్యాపారస్తులకు జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ బాబు ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని 54 డివిజన్లో చిరు వ్యాపారులకు తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, వెంకటేష్ , మనీ, వెంకటేశ్వర్లు, సాయి, షారు, జన సైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తవ్వకాలను ఆపాలని జనసేన నాయకుల ధర్నా



**వేమూరు ( జనస్వరం )** : కొల్లూరు మండలం, కొల్లూరు కరకట్ట పైన ఇసుక అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని జనసేన పార్టీ అధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సోమారౌతు అను రాధ మాట్లాడుతూ నెల రోజులుగా అధికారులకి వినతి పత్రాలు ఇస్తున్నా పట్టించుకోక పోవటంతో ప్రజల పక్షాన ధర్నా కార్యక్రమం నిర్వహించామని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇసుక తవ్వాకాలని నియంత్రించాలి లేకుంటే తమ ధర్నా కొనసాగుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జేపీ వెంచర్ కి ఇచ్చిన లీజూ గడువు ముగిసిన ఇసుక తవ్వకాలు కొనసాగిస్తున్నారని, ఎవరి ప్రోద్బలం తో జరుగుతుందో ప్రజలకి తెలియాలని కోరుతున్నామని అన్నారు. కొల్లూరు మండల జనసేన అధ్యక్షుల బొందలపాటి చలమయ్య మాట్లాడుతూ కోర్టు సైతం జేపీ పవర్ వెంచర్ ని ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చి 18 కోట్లు రూపాయలు జరిమానా కూడా విధించింది. ఐనా ఈ ఇసుక అక్రమ తవ్వకాలు కొనసాగుతూనే ఉన్నాయని అధికారులు తక్షణం స్పందించి తగు చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# టి.సి వరుణ్ ఆధ్వర్యంలో పలువురు జనసేనలోకి చేరిక




అనంతపురం ( జనస్వరం ) : జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో నగరంలోని 48వ డివిజన్ కు చెందిన పలువురు స్వచ్ఛందంగా పార్టీలోకి చేరారు. వీరికి టీ.సీ.వరుణ్ పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ... జనసేన పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో శక్తి వంచన లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ఆదేశాల మేరకు పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు టీ.సీ.వరుణ్ గారు మాట్లాడుతూ... జనసేన పార్టీలో ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీ బలోపేతానికి కష్టపడే ప్రతి ఒక్కరిని అధిష్టానం గుర్తించి వారికి సరైన సమయంలో మెరుగైన అవకాశాలు కల్పిస్తుందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి బాటలో పయనించి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరుబాట పట్టాలన్నారు. మీకు అన్నివేళలా తాను అందుబాటులో ఉండాలని పార్టీ పటిష్టతకు మీరు చేసే కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తానని వారికి భరోసా ఇచ్చారు.